క్లుప్తంగా

డ్రాపవుట్స్ నివారణకు వృత్తి విద్యా కోర్సులు


అవగాహన కల్పిస్తున్న వృత్తి విద్యా టీచర్ దేవి

మాడుగుల: డ్రాపవుట్స్ నివారించడానికే వృత్తి విద్యా కోర్సులపై కేజీబీవీలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఎస్వో విజయ తెలిపారు. ఆదివారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో స్కిల్ ట్రీ, కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష సౌజన్యంతో సెంటర్ లీ స్పాన్సర్డ్ స్కీంలో భాగంగా బ్యూటీ అండ్ వెల్‌నెస్ శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వృత్తి విద్యా టీచర్ గొల్లు దేవి మాట్లాడుతూ 9వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు బ్యూటీ అండ్ వెల్‌నెస్, పెడిక్యూర్, మెడిక్యూర్, మెహందీ, థ్రెడ్డింగ్, వ్యాక్స్, ఎరిడో, మేకప్ వంటి అంశాల్లో శిక్షణ అందిస్తున్నామన్నారు. చదువుతోపాటు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం పెంపొందించుకోవడం వల్ల ఉపాధి పొందవచ్చన్నారు. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


కళాశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కె.కోటపాడు: స్థానిక అయ్యన్న కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆదివారం సందడి చేశారు. 2008–2010 విద్యా సంవత్సరంలో చదివిన వీరంతా తిరిగి ఇక్కడ కళాశాల ఆవరణలో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రంగాల్లో స్థిరపడి 15 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొంది. వీరంతా తమ కళాశాల రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్‌ను ఘనంగా సన్మానించారు. తమ కళాశాలలో చదువులు సాగించిన నాటి బ్యాచ్ విద్యార్థుల్లో పలువురు సాఫ్ట్‌వేర్, పోలీస్, సచివాలయం, వైద్య ఆరోగ్య రంగాల్లో రాణిస్తుండటం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పూర్వ విద్యార్థులు శ్రీఅంజి, త్రినాథ్, అనురాధ, మోహన్ కుమారి, శాంతి, ఝాన్సీ, గౌరీ పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలను విశ్వసించొద్దు

- 13 గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, అనురాధ


సూదివలసలో మహిళలతో కలిసి ప్రచారంలో అనురాధ


లంకవానిపాలెంలో కరపత్రాలను అందిస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ

కె.కోటపాడు: మరలా మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మాటలను విశ్వసించవద్దని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కోరారు. మండలంలో లంకవానిపాలెం, పిండ్రంగి, కొత్తభూమి, శృంగవరం, మర్రివలస, గొట్లాం, పాతవలస, సూదివలస, చంద్రయ్యపేట, కె.సంతపాలెం, కింతాడ, ఆర్లి, చింతపాలెం గ్రామాల్లో ఆదివారం ఆయన మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత లంకవానిపాలెంలో వీరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళల కోలాటాలు, తీన్‌మార్ వాయిద్యాల నడుమ ఇంటింటికీ వెళ్లారు. మహిళలు హారతులిచ్చి విజయీభవ అంటూ దీవెనలు అందించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచార వాహనంపై ప్రజలనుద్దేశించి ఎంపీ అభ్యర్థి బూడి మాట్లాడుతూ ఐదేళ్లలో ఎనలేని అభివృద్ధి చేసి మాడుగుల నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, దేవరాపల్లి మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల గోపి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వేచలపు దొరబాబు, జాగరపు వెంకట రామలక్ష్మి, సింగంపల్లి సత్యవతి, పొంతపల్లి అప్పలనర్సమ్మ, గంతకర్ల సతీష్, ఆదిరెడ్డి సన్యాసినాయుడు, సబ్బవరపు పార్వతి, చల్లా మంగ, బోళెం సందీప్, బోళెం కృష్ణారావు, బండారు ఈశ్వరమ్మ, బండారు ముత్యాలనాయుడు, పల్లా కన్నమ్మ, వర్రి రామునాయుడు, నెక్కల గోపి, చీపురపల్లి అచ్చిబాబు, ఆదిరెడ్డి రామునాయుడు, రొంగలి అమ్మతల్లినాయుడు పాల్గొన్నారు.

నేడు 16 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

మాడుగుల రూరల్: మండలంలోని 16 గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచార నిర్వహించనున్నట్టు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలునాయుడు, ఈర్లె అనురాధ హాజరై ఉదయం 8 గంటలకు ముకుందపురం నుంచి ప్రచారం ప్రారంభిస్తారన్నారు. అనంతరం 9 గంటలకు పోతనపూడి అగ్రహారం, 10 గంటలకు వీరవల్లి అగ్రహారం, 11 గంటలకు జి. అగ్రహారం, మధ్యాహ్నం 12 గంటలకు వీరనారాయణం, అనంతరం చింతలూరు, జంపెన, గాదిరాయి, ఎం. కృష్ణాపురం, భోజన విరామం అనంతరం సాయంత్రం 4 గంటలకు అవురువాడ, 6 గంటలకు కింతలి వల్లాపురం, 7 గంటలకు కింతలి, 7.30 గంటలకు పొంగలిపాక, అనంతరం వి.జె.పురం, ఒమ్మలి, జె.డి.పేట గ్రామాల్లో ప్రచారం చేస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంపై ఆదివారం ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలుతో కలిసి సమీక్షించారు.


వీరనారాయణంలో నాయకులతో సమీక్షిస్తున్న ఎంపీపీ రాజారామ్

సరుగుడు జలపాతం వద్ద సండే సందడి


జలపాతంలో సందర్శకుల కేరింతలు

నాతవరం : సరుగుడు జలపాతం వద్ద ఆదివారం సందర్శకులతో సందడి నెలకొంది. నీటిలో జలకాలాడేందుకు సందర్శకులు పోటీ పడ్డారు. సెలవులు కావడంతో అధిక సంఖ్యలో విద్యార్థులు జలపాతం చూసేందుకు వస్తున్నారు.

250 మందికి నేత్ర వైద్య పరీక్షలు


కంటి శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

అచ్యుతాపురం: బ్రాండిక్స్ అపెరల్ సిటీలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 250 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు.182 మంది ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. 92 మందికి మందులు అందజేశారు. 20 మందికి కాటరాక్ట్ సర్జరీ చేయాలని సూచించారు.బ్రాండిక్స్ భారత భాగస్వామి కంటి బాధితులతో మాట్లాడారు.

సీఎం సభ విజయవంతం చేయండి

బుచ్చెయ్యపేట: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చోడవరం విచ్చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం వడ్డాదిలో పార్టీ మండల నాయకులతో వారు జన సమీకరణపై సమీక్షించారు. ఉదయం 9 గంటలకే చోడవరంలో సీఎం బహిరంగ సభ ప్రారంభమవుతుందన్నారు. చోడవరం బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు తరలిరావాలన్నారు. మన ప్రాంతానికి విచ్చేస్తున్న సీఎంకు స్వాగతం పలకడానికి ఉదయం 6 గంటలకే మండలంలోని 35 పంచాయతీల నుంచి బయలుదేరాలన్నారు. రెండోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. మండల ఇన్‌చార్జి గేదెల శేషు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చిన బాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, నాయకులు కె. అప్పలనాయుడు, నమ్మి అప్పలరాజు, జోగా కొండబాబు పాల్గొన్నారు.


కార్యకర్తలతో సమీక్షిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

చేనేత కార్మికులకు అండగా జగనన్న ప్రభుత్వం

- చోడవరం నియోజకవర్గ చేనేత కుటుంబీకుల ఆత్మీయ సమావేశంలో ధర్మశ్రీ


సమావేశానికి హాజరైన నాలుగు మండలాల చేనేత కుటుంబ సభ్యులు


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

రావికమతం: చేనేత వర్గాలతోపాటు రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిచ్చి అండగా నిలిచారని ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో చేనేత కుటుంబీకులతో ఆయన రావికమతంలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలతోపాటు కనీవినీ ఎరుగని సంక్షేమ కార్యక్రమాలు అందించారన్నారు. మళ్లీ ఆయనే సీఎం కానున్నారని, మరింతగా సంక్షేమంపై దృష్టి పెట్టి మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, బీసీ సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. చేనేత బిడ్డలకు రెండు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. చేనేత కుటుంబ సభ్యులందరూ ఐక్యతా భావంతో పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి శరగడం చిన అప్పలనాయుడు, చేనేత సంఘం ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ సూరిశెట్టి సూరిబాబు, పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మాడెం సూరప్పారావు, నాయకులు వానపల్లి జగన్నాథం, దొడ్డి సురేష్, పప్పు వెంకటరమణ, చల్లా సత్యారావు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బేతా పాండు, బేతా రాజారావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష


పట్టణంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు రామధర్మజ, తదితరులు ప్రచారం

మాడుగుల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అందజేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామరక్షని పార్టీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ తెలిపారు. పట్టణంలో ఆదివారం ఆయన ఇంటింటికీ తిరిగి అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధలను గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పెరుమళ్ల వెంకటరావు, నాయకులు సయ్యపురెడ్డి సత్తిబాబు, పుట్టా మురళి, ఎడ్ల హేమంత్‌కుమార్, జవ్వాది వరహాలు, పాలిమేర చిన్నారావు, కొట్యాడ భాస్కరరావు, నూతిగట్టు నాగశంకర్, వేమన గణేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలిపే లక్ష్యంగా మహిళల ప్రచారం

50 ఏళ్ల తర్వాత స్థానిక ఎమ్మెల్యే టికెట్ మహిళకు కేటాయించడంతో పట్టణంలో మహిళలంతా ఏకతాటి మీదకు వచ్చారు. ఆదివారం వారంతా ఎంపీటీసీ పాలిమేర విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాడుగుల పట్టణాన్ని రూ.50 కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. మరలా మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధలను గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీలు పాలిమేర విజయలక్ష్మి, షేక్ ఉన్నీషా ఇంటింటికి తిరిగి ప్రజలను అభ్యర్థించారు.